# సేవాభారతి – తెలంగాణ

## రి.నెం.3136/90

## వార్షిక నివేదిక : 2021 - 2022

సమాజంలోని అవిద్య, అజ్ఞానం, అనారోగ్యం, అసమానతలను తొలగించి, సమాజాన్ని చైతన్యవంతం చేసి, నవభారత నిర్మాణం కొరకు 31 సం॥లుగా ఆరోగ్యం, విద్య, సామాజిక, స్వావలంబన మున్నగు విషయాలలో వివిధరకాల సేవాకార్యక్రమాలను నిర్వహిస్తూ, సమాజంలోని నిరాశ్రిత, నిరుపేద మరియు సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడినవారి సమగ్రాభివృద్ధికి సేవాభారతి కృషి చేస్తున్నది. వరదలు, తుఫాన్లు, భూకంపం వంటి ప్రకృతి భీభత్సాలలో మరియు కరోనా విపత్కర పరిస్థితుల్లో సహాయ పునరావాస సేవాకార్యక్రమాలను నిర్వహిస్తూ ఆపన్నులకు కొండంత అండగా సేవాభారతి నిలుస్తున్నది. సేవాభారతి స్వయంగా సేవాకార్యక్రమాలను నిర్వహించడమే కాకుండా సమాజంలో వివిధ సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్న సేవాసంస్థలకు సరియైన మార్గదర్శనం చేస్తూ సమాజ సర్వాంగీణ వికాసం కొరకు పాటుపడుచున్నది.

### సేవాభారతి మార్గదర్శనంలో నిర్వహించబడుచున్న వివిధ సేవాకార్యక్రమాలు :

*** మొత్తం ఉచిత వసతి గృహాలు - 11** — **మొత్తం విద్యార్థులు : 467**

*** నిరాశ్రిత వసతి గృహాలు - 3** — **మొత్తం విద్యార్థులు : 145**

1. వైదేహీ ఆశ్రమం, సైదాబాద్, హైదరాబాద్ – బాలికలు : 55
2. వాత్సల్య సింధు, మౌలాలి, హైదరాబాద్ – బాలురు : 60
3. శ్రీ వివేకానంద ఆవాసం, భైంసా, నిర్మల్‌జిల్లా – బాలురు : 30

*** షెడ్యూల్డ్ కులాలవారి ఉచిత వసతి గృహం - 1** — **మొత్తం విద్యార్థులు : 44**

1. శ్రీ వాల్మీకి ఆవాసం – జగిత్యాల, జగిత్యాల జిల్లా – బాలురు : 44

*** షెడ్యూల్డ్ తెగల (గిరిజన) ఉచిత వసతి గృహాలు - 2** — **మొత్తం విద్యార్థులు : 91**

1. ఏకలవ్య ఆశ్రమం – మంచిర్యాల్, మంచిర్యాల్ జిల్లా – బాలురు : 31
2. శ్రీ వ్యాస ఆవాసం – హన్మకొండ, వరంగల్ జిల్లా – బాలురు : 60

*** బాల కార్మికుల ఉచిత వసతి గృహం - 1** — **మొత్తం విద్యార్థులు : 50**

1. సాందీపని ఆవాసం, బండమీదిపల్లె, మహబూబ్‌నగర్ – బాలురు : 50

## * మారుమూల గ్రామీణ, నిరుపేద ప్రతిభగల విద్యార్థుల ఉచిత వసతి గృహాలు - 3

**మొత్తం విద్యార్థులు : 93**

1. స్వామి వివేకానంద ఆవాసం, రామాయంపేట, మెదక్ జిల్లా - బాలురు : 63
2. శ్రీ నచికేత ఆవాసం, కిసాన్‌నగర్, నిజామాబాద్ జిల్లా - బాలురు : 14
3. శ్రీ మాధవ ఆవాసం, మిర్యాలగూడ, నల్గొండ జిల్లా - బాలురు : 16

## * ఇంటర్మీడియట్ మరియు వృత్తివిద్యా విద్యార్థుల వసతి గృహాలు - 1

**మొత్తం విద్యార్థులు : 44**

1. శ్రీ విద్యారణ్య ఆవాసం, మడికొండ, వరంగల్ జిల్లా - బాలురు : 44

## * పాఠశాలలు : 4

**మొత్తం విద్యార్థులు : 687**

1. శ్రీ కేశవ శిశుమందిర్, కొల్లంపల్లి, మహబూబ్‌నగర్ జిల్లా - విద్యార్థులు : 360
2. శ్రీ కేశవ శిశు విద్యామందిర్, కందకుర్తి, నిజామాబాద్ జిల్లా - విద్యార్థులు : 104
3. శ్రీ వేదవ్యాస పబ్లిక్ స్కూల్, మడికొండ, వరంగల్ జిల్లా - విద్యార్థులు : 028
4. శ్రీ మాధవ విద్యాలయం, బాలాజీనగర్, సికింద్రాబాద్ - విద్యార్థులు : 195

## * కౌశలం సెంటర్ ఫర్ ఎక్సలెన్స్:

ఉద్యోగ సముపార్జనకు, స్వతంత్ర జీవనానికి సాంకేతిక శిక్షణ నేటి ఆధునిక కాలంలో అత్యవసరం. సాంకేతిక శిక్షణను పొందిన వారికి ఆత్మవిశ్వాసంతో, ఆత్మస్థైర్యంతో స్వావలంబన జీవనం సుసాధ్యం. స్వశక్తితో జీవించడానికి సేవాభారతి స్థానిక అవసరాలకు అనుగుణంగా వివిధ రకాలైన సాంకేతిక శిక్షణా కేంద్రాలను రూపొందించి యువతకు శిక్షణను ఇస్తున్నది.

### మడికొండ, వరంగల్ జిల్లా : లబ్ధిదారులు : 24 మంది

2015 డిసెంబర్ మాసం నుండి గోద్రేజ్ ఒకేషనల్ ట్రైనింగ్ స్కూల్ వారి సౌజన్యంతో రిఫ్రిజిరేటర్, వాషింగ్ మిషన్, ఎయిర్ కండిషనర్, ఎలక్ట్రానిక్ ఒవెన్ మున్నగు గృహోపకరణములలో మూడు నెలల శిక్షణను 16 బ్యాచ్‌లకు ఇవ్వడం జరిగింది. ఈ కోర్సుల్లో శిక్షణ పొందిన 250 మందిలో 170 మంది గోద్రేజ్, ఐ.ఎఫ్.బి., శామ్‌సంగ్, వీడియోకాన్, ఎల్‌జి, వోల్టాస్ కంపెనీలలో ఉద్యోగం పొందినారు. మిగిలినవారు స్వంత షాపు లేదా ఇతర షాపులలో పనిచేయుచున్నారు. ఈ సంవత్సరం 24 మంది శిక్షణను పొందినారు. 17వ బ్యాచ్‌లో 16 మంది శిక్షణను పొందుచున్నారు.

### జనరల్ డ్యూటీ అసిస్టెంట్ కోర్సు : లబ్ధిదారులు : 30 మంది

4 నెలల కోర్సు. 3 నెలలు బోధన, ఒక నెల ఆసుపత్రిలో ప్రత్యక్ష శిక్షణ. ఈ కోర్సు 2021 నవంబరులో ప్రారంభించబడింది. మొదటి బ్యాచ్‌లో 23 మంది శిక్షణను పొందారు. 7 గురు ఉద్యోగంలో చేరారు. ఇద్దరికి ఇంటర్వ్యూ పూర్తయింది. మిగతావారు కార్పొరేట్ ఆసుపత్రుల్లో ఉద్యోగాల కొరకు ప్రయత్నం చేస్తున్నారు. ప్రస్తుత బ్యాచ్‌లో 80 మంది చేరారు.

***   కుట్టు శిక్షణ – ఫిలింనగర్ :                                    లబ్ధిదారులు : 22 మంది మహిళలు**

హైదరాబాద్ ఫిలింనగర్ జి.జె.ఎస్. నగర్‌లోని కమ్యూనిటీ హాలులో నిర్వహిస్తున్న కుట్టు శిక్షణ కేంద్రంలో చుట్టుప్రక్కల బస్తీలలోని పేద మహిళలు కుట్టు శిక్షణతో స్వయం ఉపాధిని పొందుతున్నారు. ఈ శిక్షణ కేంద్రం 2020లో ప్రారంభించ బడింది. 50 మంది శిక్షణను పొందారు. ఈ సంవత్సరం 22 మంది శిక్షణను పొందారు. ప్రస్తుతం 10 మంది శిక్షణలో ఉన్నారు.

***   సికింద్రాబాద్ – బాలాజీనగర్ – కుట్టుశిక్షణ :                      లబ్ధిదారులు : 30 మంది మహిళలు**

సికింద్రాబాద్‌లోని బాలాజీనగర్ బస్తీలోని మాధవ విద్యాలయం భవనంలో 2000వ సం॥లో ప్రారంభించబడి 1000 మంది మహిళలు వివిధ రకాలైన దుస్తులు కుట్టుటలో శిక్షణను ఇవ్వడం జరిగింది. వీరిలో చాలామంది స్వయం ఉపాధిగా బ్యాంకుల నుండి ఋణాలను పొంది, కుట్టు మిషన్‌ను ఇంటివద్దనే ఏర్పాటుచేసుకుని జీవనం సాగిస్తున్నారు. ఈ సంవత్సరం 30 మంది కుట్టు శిక్షణను పొందారు.

***   కుట్టుశిక్షణ – చర్లపల్లి :                                              లబ్ధిదారులు : 18 మంది మహిళలు**

40 మంది మహిళలు వివిధ రకాల దుస్తులు కుట్టుటలో శిక్షణను పొందారు. హైదరాబాద్‌లోని చర్లపల్లిలో కుట్టు శిక్షణ కేంద్రం 2019 నవంబర్‌లో ప్రారంభించడం జరిగింది. ఈ సంవత్సరం ఈ కేంద్రం ద్వారా 18 మంది మహిళలకు కుట్టు శిక్షణ నేర్పించడం జరిగింది. ప్రస్తుతం 8 మంది శిక్షణలో ఉన్నారు.

***   కుకట్‌పల్లి – కుట్టుశిక్షణ :                                            లబ్ధిదారులు : 25 మంది మహిళలు**

హైదరాబాద్‌లోని కుకట్‌పల్లిలో 1995 సం॥రం నుండి మహిళా సాధికారితలో భాగంగా 2900 మంది మహిళలకు కుట్టుశిక్షణ, ఎంబ్రాయిడరీ, మగ్గంవర్క్, మిషన్ ఎంబ్రాయిడరీ మున్నగు విషయాలలో శిక్షణను ఇవ్వడం జరిగింది. వీరిలో చాలామంది స్వంతంగా కుట్టు శిక్షణ ద్వారా ఉపాధి పొందుచున్నారు. ఆత్మవిశ్వాసంతో జీవిస్తూ తమ కుటుంబాలను ఉన్నతంగా తీర్చిదిద్దుకుంటున్నారు. 400 మంది ఇంటివద్దనే ఉండి ఉపాధి పొందుచుండగా మిగతావారు వివిధ సంస్థల్లో పనిచేస్తున్నారు. ఈ సంవత్సరం 30 మంది సెట్విన్ సంస్థలో ఫ్యాషన్ డిజైనింగ్ శిక్షణను, 12 మగ్గం వర్క్‌లో శిక్షణ పొందారు. 61 మంది సెట్విన్ పరీక్షలో ఉత్తీర్ణులయ్యారు.

***   కుట్టు శిక్షణ – దమ్మాయిగూడ :                                     లబ్ధిదారులు : 10 మంది మహిళలు**

ఈ కేంద్రం ఆగష్టు 2021లో ప్రారంభించబడింది. ఇప్పటివరకు 10 మంది కుట్టు శిక్షణను పొందారు. ప్రస్తుతం 25 మంది శిక్షణలో ఉన్నారు.

***   ఉచిత బోధనా తరగతులు : (Study Centers) : 12                మొత్తం విద్యార్థులు : 252**

**నల్గొండ నగరంలో – 6                                                   విద్యార్థులు : 72**

**భాగ్యనగర్ – 12                                                          విద్యార్థులు : 180**

ప్రభుత్వ పాఠశాలల్లో 6 నుండి 10వ తరగతి చదువుచున్న వెనుకబడిన తరగతుల మరియు సంచారజాతులకి చెందిన నిరుపేద విద్యార్థులకు సాయంత్రం 6 గం॥ల నుండి 8 గం॥ల వరకు ప్రతిరోజు 2 గం॥లపాటు చదివించడం,

ఇంటిపని చేయించడం, వారికి చదువులో వచ్చిన సందేహాలను నివృత్తి చేయడం జరుగుచున్నది. చదువుతోపాటు గేయాలు, పద్యాలు, సంస్కారం, దేశభక్తి, మహాపురుషుల జీవిత చరిత్రలను తెలియజేయడం జరుగుచున్నది.

## * కిశోరి వికాస కేంద్రాలు : 253 లబ్ధిదారులు : 5500

కిశోరి వికాస్ 2005 సం॥రంలో ప్రారంభించబడింది. ఈ కిశోరి వికాస్ కేంద్రాల ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో 6 నుండి 10వ తరగతి చదువుచున్న 12 నుండి 16 సం॥రాల వయస్సుగల బాలికలకు ప్రతిరోజు పాఠశాల తర్వాత రెండుగంటలపాటు విద్య, వృత్తివిద్య, సాంస్కృతిక కళలు, స్వీయరక్షణ, గృహవైద్యం, యోగ, సంస్కారం, దేశభక్తి మున్నగు విషయాలలో శిక్షణను ఇవ్వడం జరుగుచున్నది. ఈ శిక్షణ ద్వారా బాలికలను ఉత్తమ మహిళలుగా తీర్చిదిద్దడం, చక్కటి కుటుంబ వ్యవస్థ, తద్వారా సుసంపన్న సమాజ నిర్మాణానికి కృషి చేయడం జరుగుచున్నది.

ఈ కిశోరి వికాస్ కేంద్రాలలో 230 మంది నిర్వాహకులు, 35 మంది పర్యవేక్షకులు, 14 మంది సమన్వయ కార్యకర్తలు, 154 బస్తీల్లో, 160 గ్రామాల్లో మొత్తం 168 స్థలాల్లో నిరంతరం కృషి చేస్తున్నారు. ఈ కిశోరి వికాస్ కేంద్రాలు కుటుంబ సమస్యల పరిష్కార సలహా కేంద్రాలుగా కూడా ఉపయోగపడుచున్నవి. కార్యకర్తలుగా పనిచేసినవారిలో 71 మంది యోగ సర్టిఫికెట్ కోర్సు పూర్తిచేశారు. ముగ్గురు గురుకుల ఉపాధ్యాయులుగా, 23 మంది ప్రైవేట్ ఉపాధ్యాయులుగా, 2 ఆశా వర్కర్లుగా, ముగ్గురు మహిళా కానిస్టేబుల్స్‌గా ఉద్యోగాలు చేస్తున్నారు.

కిశోరి కేంద్రాలు నిర్వహించే నిర్వాహకులకు, పర్యవేక్షకులకు, సమన్వయ కార్యకర్తలకు కరోనా నిబంధనల కారణంగా ప్రతి నెల వర్చువల్ సమావేశాలు నిర్వహించుచున్నది. ఈ సమావేశాలలో వివిధ విషయాలలో నిపుణులైన వారి చేత శిక్షణనివ్వటం జరుగుచున్నది.

| | | లబ్ధిదారులు |
|---|---|---|
| 185 స్థలాల్లో | 242 బాల సంస్కార్ కేంద్రాలు | **1843** |
| | 019 తరణి వికాస్ కేంద్రాలు | **254** |
| | 41 మాతృమండలి | **381** |
| | 457 ఇంటిబడి కేంద్రాలు | **4556** |

## * ప్రభుత్వ వైద్యశాలల్లో సహాయతా కేంద్రాలు (Help Desks) : 2 లబ్ధిదారులు : 45,000

హైదరాబాద్ మహానగరంలోని ప్రముఖ ప్రభుత్వ వైద్యశాలలైన హైదరాబాద్, రెడ్‌హిల్స్ లోని నిలోఫర్ పిల్లల ఆసుపత్రి, కోఠి మెటర్నిటి, ప్రభుత్వ హోమియో ఆసుపత్రి, రామంతాపూర్ రోగుల సహాయార్థం సహాయతా కేంద్రాలు (Help Desks) ఏర్పాటు చేయడమైనది. రోగులకు అవసరమైన సమాచారం అందించడం, నిరాశ్రితులకు స్వయంగా దగ్గరుండి వైద్యం చేయించడం జరుగుతోంది. చికిత్స పొందుచున్నవారి భయాందోళనలు దూరంచేసి వారికి అండగా ఉండి ఆదరించడం జరుగుచున్నది.

## * ఉచిత కంటి పరీక్షలు - వైద్యం :

2018వ సంవత్సరంలో ప్రారంభింపబడి హైదరాబాద్-కాచిగూడ-నింబోలిఅడ్డ సేవాభారతి కార్యాలయం, తులసీ నగర్, గోల్‌నాక, కామాక్షిపురం, రామాంతపూర్, శ్రీనగర్ కాలనీ-రామాంతపూర్, మధురానగర్, రామాంతపూర్ 4

(కేంద్రాలలో) ప్రదేశాలలో వారంలో ఒకసారి చొప్పున ప్రతి కేంద్రంలో ఉచిత కంటి పరీక్షలు నిర్వహించబడుచున్నవి. ప్రతి వారం ప్రతి కేంద్రం నుంచి 10 మందికి కళ్ళద్దాలు, ప్రతి నెల 4 కేంద్రాలలోని 8 మందికి కంటి శస్త్ర చికిత్సలు పుష్పగిరి కంటి ఆసుపత్రి, వెస్ట్ మారేడ్‌పల్లి, సికింద్రాబాద్ వారి సౌజన్యంతో నిర్వహించబడుచున్నవి. ఇప్పటివరకు 240 మందికి కంటి శస్త్ర చికిత్సలు జరిగినవి. 2065 మందికి కళ్ళద్దాలు పంపిణీ చేయడం జరిగింది. 2750 మందికి కంటి పరీక్షలు నిర్వహించబడినవి.

*** ఉచిత దుస్తుల పంపిణీ – బాలాజీనగర్ : లబ్ధిదారులు : 5285**

చాలీ చాలని ఆదాయంతో మంచి దుస్తులు, శుభ్రమైన దుస్తులు ధరించడం కొందరికి తీరని కోరికే. అటువంటి వారి ఇంటిలో సంతోషాన్ని నింపటానికి సేవాభారతి మేడ్చల్ జిల్లా, షామీర్‌పేట మండలం, బాలాజీనగర్‌లోని మాధవ విద్యాలయం కేంద్రంగా ప్రతి బుధవారం నిరుపేదలకు ఉపయోగంలో ఉన్న మంచి దుస్తులను 2016 సం॥రం నుండి 2022 మార్చి వరకు 8000 మందికి పంపిణీ చేయడం జరిగింది. అలాగే ప్రతి ఆదివారం బాలాజీనగర్ చుట్టుప్రక్కల పేదలున్న బస్తీలకు వెళ్ళి, మార్చి 31, 2022 వరకు 5285 మందికి మంచి దుస్తులను పంపిణీ చేయడం జరిగింది.

## సంచార జాతులు :

సనాతన భారతీయ గ్రామీణకళలనే తమ వృత్తి, ప్రవృత్తిగా మార్చుకుని తమలోని బాధలను కడుపులోనే దాచుకుని, అందరి ముఖాలలో చిరునవ్వులను పంచుతూ సమాజంలో కీలకపాత్ర పోషించిన కళాకారులే సంచార జాతుల వారు. వీరి ఆటలు, పాటలు, పద్యాలు, విన్యాసాలు చేసినా, ఎందరో మహాపురుషుల, పురాణ పురుషుల కథలను గానాలు చేసినా వినేవారు లేక, తమ గాథలను వినిపించుకునేవారు లేక, కూడు, గూడులేని, ఏ ఆలంబనకు నోచుకోని కడు దయనీయ హృదయవిదారకర పరిస్థితుల్లో ఊరూరు తిరుగుచూ ఆరుబయట బ్రతుకులు వెళ్ళదీస్తున్నారు సంచార జాతులవారు. వీరి దరికి ఏ ప్రభుత్వ పథకాలు రావు. వీరిని పట్టించుకునే అధికార్లు లేరు. ఈ సంచార జాతులలో బాలసంతు, భాగోతులు, బుర్రకథలు, దొమ్మరులు, గడ విన్యాసాలు, పాములాటలు, కాటికాపరులు, బుడబుక్కలు, గంగిరెద్దులు, మొండిబండలు, యక్షగానం, వీరనాట్యం మున్నగునవి కొన్ని జాతులు. వీరిలో అక్షరాస్యత 5% కూడా లేదు. భారతదేశంలోని మొత్తం సంచారజాతుల్లో పద్నాలుగు శాతం మంది ఒక్క తెలంగాణలోనే ఉన్నారు.

సంచారజాతుల పిల్లల్లో అక్షరాస్యత కొరకు 12 అభ్యాసిక కేంద్రాలను వీరి బస్తీల్లోనే సేవాభారతి నిర్వహిస్తున్నది. వీరి సమగ్ర అభివృద్ధికోసం సేవాభారతి వివిధ ప్రణాళికలను రూపొందించుకొని ముందుకు వెళ్ళడానికి ప్రయత్నం చేస్తున్నది. కరోనా కారణంగా పూట గడవని సంచారజాతుల వారిని ఊరూరా, వాడవాడలా వెదికి వారికి నిత్యావసర వస్తువులను వితరణ చేయటం జరిగింది. 2022 జూన్ నుండి సంచారజాతుల పిల్లల విద్యా వికాసానికి ఉచిత వసతి గృహం ప్రారంభించడానికి భవన నిర్మాణం సికింద్రాబాద్‌లోని నేరేట్‌మెట్‌లో కొనసాగుచున్నది. ఈ భవనంలో సంచారజాతుల వారి వికాసానికి తగిన విధంగా సమావేశాలు, ఉత్సవాలు నిర్వహించడానికి అనుగుణంగా సేవాభారతి నిర్మాణాలు చేపట్టింది.

❄ ❄ ❄

# 2021-22 సంవత్సర కార్యక్రమ వివరాలు

❖ ఏప్రిల్-4 : సేవాభారతి ఆధ్వర్యంలో హైదరాబాద్ రామంతపూర్, కామాక్షిపురం బస్తీలో స్త్రీ వ్యాధి మరియు నేత్ర వ్యాధుల శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ శిబిరంలో ప్రముఖ గైనకాలజిస్టు డా॥అంజలి రాజె, కిర్లోస్కర్ హాస్పిటల్ మరియు ప్రముఖ నేత్రవైద్యులు డా॥పవన్, డా॥శ్రీనివాస్ గార్లు మరియు వారి వైద్య బృందం పాల్గొన్నారు. 65 మందికి వివిధ ఆరోగ్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు, 20 మందికి కళ్ళ అద్దాలను పంపిణీ చేశారు. ఈ వైద్య శిబిరంలో రాష్ట్రీయ స్వయంసేవక సంఘ్ అఖిల భారత సేవా ప్రముఖ్ శ్రీ పరాగ్ జీ అభయంకర్, దక్షిణ మధ్య క్షేత్ర సేవాప్రముఖ్ శ్రీ ఎక్కా చంద్రశేఖర్ గారలు పాల్గొన్నారు.

❖ ఏప్రిల్-14 : హైదరాబాద్ తార్నాక మాణికేశ్వరినగర్‌లో ఉచిత నేత్ర వైద్య శిబిరంను సేవాభారతి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. 105 మందికి ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి, వారికి కంటి అద్దాలు, మందులు పంపిణీ చేయడం జరిగింది. ఈ నేత్ర వైద్య శిబిరంలో వైద్య బృందం, ఉస్మానియా విశ్వవిద్యాలయ క్యాంపస్ పోలీసువారు, సేవాభారతి వాలంటీర్లు పాల్గొన్నారు.

❖ ఏప్రిల్-20 : దేశవ్యాప్తంగా కరోనా మరొకసారి విజృంభిస్తున్న తరుణంలో కోవిడ్ సంబంధిత వైద్య సలహాల కోసం సేవాభారతి హెల్ప్ లైన్ సెంటర్ ఏర్పాటు చేయడమైనది. ఈ హెల్ప్ లైన్ నంబర్ 040-48213100. ఈ హెల్ప్ లైన్ ద్వారా ఐ.సి.ఎం.ఆర్. (ICMR) మార్గదర్శకాల ప్రకారం ఉచితంగా వైద్యుల సలహాలు, సూచనలు, మందులు అందిస్తారు. సకాలంలో సరియైన సలహా, వైద్యం లభిస్తే ప్రాణహాని జరగకుండా వేగవంతంగా వైద్యం అందించటానికి సేవాభారతి ఈ హెల్ప్ లైన్ ఏర్పాటు చేసింది.

❖ ఏప్రిల్-29 : సంగారెడ్డి పట్టణంలో ఆర్.టి.పి.సి.ఆర్. (RTPCR) పరీక్ష ద్వారా కరోనా వ్యాధి సంక్రమించి స్వల్ప లక్షణాలుండి ఇంటిలో ఐసోలేషన్ సౌకర్యం లేనివారికి, ఆర్థిక స్తోమత లేని పేదవారి కోసం సంగారెడ్డి పట్టణంలోని శ్రీ సరస్వతీ శిశుమందిర్‌లో కరోనా ఐసోలేషన్ కేంద్రం ప్రారంభించడం జరిగింది. ఈ కేంద్రం ప్రారంభంలోనే 20 మంది వ్యాధిగ్రస్తులను ఆరోగ్య పరీక్షల ద్వారా పరిస్థితిని గమనించి, వీరికి మందులు, మూడుపూటలా పౌష్టికాహార భోజనంతోపాటు పాలు, పండ్లు అందించడం జరిగింది. వీరి శారీరిక, మానసిక దృఢత్వానికి యోగాసనాలు, ప్రాణాయామం ప్రతిరోజు తీసుకోవడం జరిగింది.

❖ ఏప్రిల్-29 : కరోనా రెండవ దశ విజృంభిస్తున్న నేపథ్యంలో అనేకమంది కరోనా వైరస్‌బారిన పడి సెల్ఫ్ క్వారంటైన్‌కు యింటిలో అవకాశం లేక, ఆసుపత్రుల్లో పడకలు లభించక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితుల్లో, ప్రాణసంకటంతో, భయాందోళనకు గురి అవుచున్న తరుణంలో సేవాభారతి ఆధ్వర్యంలో హైదరాబాద్ ఘట్కేసర్ దగ్గరలోని అన్నోజీగూడలోని రాష్ట్రీయ విద్యా కేంద్ర పాఠశాల విశాల భవనాల సముదాయంలో 200 పడకలతో ఐసోలేషన్ కేంద్రాన్ని ఏర్పాటు చేయడమైనది. స్వల్ప లక్షణాలతో ఆర్.టి.పి.సిఆర్. (RTPCR) పరీక్ష ద్వారా కరోనాగా నిర్ధారించబడిన 50 సం॥ల లోపు వయస్సుగల వారికి ఈ ఐసోలేషన్ కేంద్రంలో

చికిత్స పొందే విధంగా ఏర్పాటు చేయడమైనది. ఈ ఐసోలేషన్ కేంద్రంలో 24 గం॥ల పాటు వైద్యుల పర్యవేక్షణలో సలహాలు, సూచనలు, మందులు ప్రతిరోజు ఉదయం వ్యాయామం, యోగాలతోపాటు, మానసికంగా ఉల్లాసంగా ఉండే విధంగా వసతులను ఏర్పాటు చేయడమైనది. మూడూ పూటల పౌష్ఠికాహారం పాలు, పండ్లు ఇవ్వడం జరిగింది. ఈ ఐసోలేషన్ కేంద్రంలో ఉచితంగా ప్రవేశం పొందుటకు 040-48212529 ఫోన్ నెంబరుకు కాల్ చేసి, వివరాలను నమోదు చేసుకున్న వారిని చేర్చుకున్నారు.

ఈ కేంద్రం ఏర్పాటుకు జెమిని EW అండ్ ఫ్యాట్స్ ఇండియా ప్రై. లిమిటెడ్ వారు ఆర్థిక సహకారం అందించటానికి వారి కంపెని తరఫున ఉపాధ్యక్షులు శ్రీ పి.చంద్రశేఖర్ రెడ్డిగారు వచ్చి సందర్శించారు. ఉదయం, మధ్యాహ్నం, రాత్రి పోషకాహారంతోపాటు ఉదయం, సాయంత్రం పాలు, డ్రై ఫ్రూట్స్ తదితర సౌకర్యాలను ఏర్పాటు చేయడం జరిగింది.

❖ **మే-5** : కరోనా సోకినవారికి వైద్య సహాయం అందించడం కష్ట సాధ్యమైన తరుణంలో ప్రేమే మార్గం-సేవే లక్ష్యంగా బాధితులను అక్కున చేర్చుకొని సేవాభారతి నిరుపేదలకు అండగా నిలిచింది. వైద్య సౌకర్యాలతో ఐసోలేషన్ కేంద్రంలో గత 4 రోజులుగా ఉచితంగా సేవలను అందిస్తున్నది. అవసరాన్ని అనుసరించి ప్రస్తుతం ఉన్న 250 పడకలను 500 పడకలుగా పెంచడానికి ఏర్పాటు చేస్తున్నది. మహిళల కొరకు ప్రత్యేకంగా వార్డును ఏర్పాటు చేసి, ప్రత్యేకంగా నర్సులను, డాక్టర్లను ఏర్పాటు చేయడమైనది. ఏదైనా అత్యవసర పరిస్థితి ఏర్పడితే తరలించడానికి అంబులెన్స్‌లు కూడా ఏర్పాటు చేయడమైనది. సేవాభారతి ప్రాంత కార్యదర్శి శ్రీ ప్రభల రామ్మూర్తి, ఐసోలేషన్ కేంద్ర పర్యవేక్షకులు సేవాభారతి ప్రాంత సభ్యులు, ప్రముఖ మానసిక వ్యాధి నిపుణులు డా॥చింతవంటి ప్రవీణ్ గారు పర్యవేక్షించారు.

❖ **మే-5** : మెదక్ పట్టణంలో కరోనా రెండవ దశలో కోవిడ్ బారినపడిన వారికి స్వీయ గృహ నిర్బంధంలో ఉంటున్నవారికి ఫోన్ ద్వారా సమాచారం అందిస్తే, వారి ఇంటి వద్దకు ఔషధాలు, నిత్యావసర వస్తువులు అందించారు. వైద్య సహాయం కావాల్సిన వారికి ఆన్‌లైన్ ద్వారా వైద్య సదుపాయాలు కలిగించారు. ఎక్కడా ఎవ్వరికీ ఇబ్బంది కలుగకుండా వాలంటీర్ల నంబర్లను ఫేస్‌బుక్, వాట్సప్, ట్విట్టర్ ద్వారా విస్తృత ప్రచారం చేశారు.

❖ **మే-8** : హైదరాబాద్ శేరిలింగంపల్లి-తారక్‌నగర్‌లోని విద్యా నికేతన్ హైస్కూల్‌లో సేవాభారతి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించడం జరిగింది. కరోనా సమయంలో రక్త నిల్వలు నిండుకుని అత్యవసర పరిస్థితుల్లో రోగులకు ప్రాణ సంకటంగా మారడంతో సేవాభారతి రక్తదాన శిబిరాన్ని నిర్వహించి, రక్తదాతలకు జ్ఞాపికలు అందజేయడం జరిగింది.

❖ **మే-10** : హైదరాబాద్ కూకట్‌పల్లిలోని వెంకట్రావు కమ్యూనిటీ హాల్‌లో సేవాభారతి, బి.జె.పి. యువమోర్చా సంయుక్తంగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. తలసేమియా వ్యాధిగ్రస్తులు మరియు అత్యవసర పరిస్థితుల్లోని వారికి కరోనా కారణంగా రక్తం లభించక చాలా ఇబ్బందులు

పడుచున్న పరిస్థితుల్లో ఈ అత్యవసర రక్త దాన శిబిరాన్ని ఏర్పాటు చేసి రక్త నిల్వలు పెంచటానికి కృషి చేసింది.

❖ **మే-10** : జనగామ జిల్లా నగర కేంద్రంలోని జయమ్మ నగర్‌లో రక్త దాన శిబిరంను సేవాభారతి ఏర్పాటు చేసింది. కరోనా పరిస్థితుల్లో రక్త కొరత తీవ్రంగా ఉన్నందున, అనేక ప్రదేశాలలో రక్త దాన శిబిరాలను విరివిగా ఏర్పాటు చేస్తూ రక్త నిల్వలను పెంచుతూ అత్యవసర పరిస్థితుల్లోని వారికి అందించి, ప్రాణాపాయ స్థితి నుండి కాపాడుతుంది.

❖ **మే-12** : కరోనా మలిదశ పిల్లల్లో దీని ప్రభావం ఎక్కువగా ఉంటుందని సమాచారం రావడంతో సేవాభారతి ముందుజాగ్రత్తగా భావి భారత పౌరులను భద్రంగా కాపాడుకోవటానికి ప్రముఖ పిల్లల డాక్టర్లతో జూమ్ సమావేశం ఏర్పాటుచేసింది. ఈ జూమ్ సమావేశంలో కరోనా పిల్లల్లో వ్యాపిస్తే ఎలాంటి వైద్య చికిత్స తీసుకోవాలి, కరోనా వ్యాపించకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి అనే విషయాలపై నిపుణులైన వైద్యులతో మార్గదర్శకాలను రూపొందించడం జరిగింది. ఆన్‌లైన్‌లో వైద్యుల సలహాలు, టెలీ మెడిసిన్ సౌకర్యాలను కల్పించటానికి భావి భారతాన్ని సురక్షితంగా కాపాడడం మా విధి అని సేవాభారతితో కలిసి పనిచేయడానికి, సేవ చేయడానికి వైద్యులు ముందుకు వచ్చారు.

❖ **మే-12** : కరోనా సోకి స్వల్ప లక్షణాలుండి ఇంటివద్ద ఐసోలేషన్ సౌకర్యం లేని పేదలకు మహబూబ్ నగర్, బండమీది పల్లెలోని సాందీపని ఆవాసంలో 25 పడకల ఐసోలేషన్ కేంద్రంను సేవాభారతి ఏర్పాటు చేసింది. వైద్యుల పర్యవేక్షణలో మందులు, పోషకాహారం, యోగ, ప్రాణాయామం ద్వారా వారికి స్వాంతన చేకూర్చడం జరిగింది. అంతేకాకుండా ఇంటివద్ద ఐసోలేషన్‌లో ఉన్నవారికి ఆన్‌లైన్ ద్వారా వైద్యుల సలహాలు, ఉచిత మందుల పంపిణీ, ఉచిత నిత్యావసర వస్తువుల వితరణ చేయడం జరిగింది.

❖ **మే-19** : తెలంగాణలోని ప్రతి జిల్లా కేంద్రంలో ఆక్సిజన్ కాన్‌సెన్‌ట్రేషన్ సెంటర్స్ ఏర్పాటు చేసి ఆక్సిజన్ లెవల్ 92కి దిగువనున్న వారికి అందజేయడం జరిగింది.

❖ **మే-20** : సేవాభారతి మార్గదర్శనంలో వివిధ ఉచిత వసతి గృహాలలో 10వ తరగతి చదివిన విద్యార్థుల్లో 25 మంది 10 జి.పి.ఏ. సాధించారు.

కిశోరి వికాస కేంద్రాలలో 10వ తరగతి చదువుచున్న 203 మంది బాలికలలో

| | | |
|---|---|---|
| 10 జి.పి.ఏ. | 87 మంది, | |
| 9.5-10 జి.పి.ఏ. | 44 మంది, | |
| 9.0-9.5 జి.పి.ఏ. | 35 మంది, | |
| 8.0-9.0 జి.పి.ఏ. | 27 మంది, | |
| 7.0-8.0 జి.పి.ఏ. | 3 మంది, | |
| 4.0-7.0 జి.పి.ఏ. | 1 | సాధించారు. |

❖ మే-28 వరంగల్ జిల్లాలో కరోనా బారినపడి సరియైన ఐసోలేషన్ సౌకర్యాలు లేనివారి కోసం హన్మకొండ, హంటర్ రోడ్‌లోని శ్రీ వ్యాస ఆవాసంలో 30 పడకలతో ఐసోలేషన్ సెంటర్‌ను సేవాభారతి-యూత్ ఫర్ సేవా తో కలిసి ప్రారంభించడం జరిగింది. 24 గంటలు జనరేటర్ సౌకర్యం, వైద్యుల పర్యవేక్షణ, పౌష్టికాహారం, మందుల సదుపాయం కలుగజేశారు. ఐసోలేషన్ సౌకర్యం కొరకు ఫోన్ నెం. 7207416163 ఏర్పాటు చేశారు.

❖ మే-28 మంచిర్యాలలో కరోనా, లాక్‌డౌన్ కారణంగా ఆటో డ్రైవర్స్ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న కారణంగా వారికి స్థానిక ఏకలవ్య ఆశ్రమం-సేవాభారతి వసతి గృహంలో సేవాభారతి ఆధ్వర్యంలో నిత్యావసర వస్తువులు పంపిణీ చేయడం జరిగింది.

❖ మే-30 : సేవాభారతి-సక్షమ్ ఆధ్వర్యంలో హైదరాబాద్ విద్యానగర్‌లోని దుర్గాబాయి దేశ్‌ముఖ్ ఆసుపత్రిలో 29 పడకల కరోనా అత్యవసర చికిత్స కేంద్రంను ఏర్పాటు చేయడమైనది. దీనిలో నిరంతర వైద్యుల పర్యవేక్షణ, కరోనా వ్యాధి శిక్షణ పొందిన నర్సులు, ఇతర సిబ్బందితో తీవ్ర కరోనా లక్షణాలున్న వయోధికులకు చికిత్స చేయడానికి కావలసిన సకల సౌకర్యాలతో కేంద్రంను ఉచితంగా పేదలకు కరోనా వైద్య చికిత్స కొరకు ప్రారంభించడం జరిగింది.

❖ మే-31 : కరోనా విపత్కర పరిస్థితుల్లో సేవాభారతి కాల్ సెంటర్స్‌కు 45 రోజుల్లో 18,500 కాల్స్ రాగా, వీటికి 100 మంది వివిధ విభాగాల వైద్యులు స్పందించి వారి శారీరిక, మానసిక ఆందోళనలను దూరం చేసి, వారికి స్వాంతన కలిగించారు. 3500 మంది ఆసుపత్రుల్లో పడకలు కావాలనీ, 9000 మంది మందులు, ఆహారం, ఆక్సిజన్ కాన్‌సెన్‌ట్రేషన్స్ మరియు అంబులెన్స్‌ల కోసం ఫోన్లు చేశారు. ఈ ఫోన్లు చేసిన వారిలో 9 సం॥ల పిల్లల నుండి 92 సం॥ల వృద్ధుల వరకు ఉన్నారు. 210 మంది సేవాభారతి వలంటీర్లు ఈ కార్యంలో నిమగ్నమై పనిచేశారు. ఈ కాల్స్ కేవలం తెలుగు రాష్ట్రాల వారే కాకుండా కేరళ, బెంగాల్, ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర, కర్నాటక రాష్ట్రాల నుండి కూడా వచ్చాయి.

❖ జూన్-1 : సంగారెడ్డి ఐసోలేషన్ కేంద్రంకు ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల, సంగారెడ్డి 1988 10వ తరగతి బ్యాచ్ విద్యార్థులు కేంద్రం పూర్తి స్థాయి భోజన, అల్పాహార ఖర్చులను ఫ్రెండ్స్ చారిటీ గ్రూప్ ద్వారా అందించారు. ముందు ముందు కూడా సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామన్నారు.

❖ జూన్-1 : ఆయుష్ మరియు సేవాభారతి ఆధ్వర్యంలో ఆయుష్-64 ఆయుర్వేద మందును ఉచిత పంపిణీని కేంద్ర హోమ్ శాఖ సహాయమంత్రి శ్రీ జి.కిషన్‌రెడ్డి, సేవాభారతి తెలంగాణ ప్రాంత అధ్యక్షులు శ్రీ దుందురపు దుర్గారెడ్డి ప్రారంభించారు.

గడచిన రెండు నెలలుగా సేవాభారతి ద్వారా 13 వేలమందికి ఉచిత ఆన్‌లైన్ కన్సల్టేషన్ సౌకర్యం కలిగించగా 8 వేలమందికి పూర్తి స్వస్థత చేకూరింది. రాష్ట్రీయ విద్యా కేంద్ర ఐసోలేషన్ కేంద్రంలో 330 మందికి చికిత్స చేయగా, 168 మంది పూర్తిగా కోలుకొని తమ స్వగృహాలకు వెళ్ళారని శ్రీ దుర్గారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయుష్-64 నోడల్ ఆఫీసర్ శ్రీ మల్లికార్జున్ పాల్గొన్నారు.

❖ జూన్–2 : కరోనా పాండమిక్‌లో రక్త నిధి కేంద్రాలలో రక్త నిల్వలు నిండుకుని తలసేమియా, శస్త్ర చికిత్స, గర్భిణీలలో రక్త కొరత ఏర్పడి ప్రాణసంకటంగా మారడంతో సేవాభారతి, తెలంగాణ రాయల్ ఎస్టేట్ డెవలప్‌మెంట్ అసోసియేషన్ కలిసి సొసైటీ ఫర్ సైబర్ సెక్యూరిటీ కౌన్సిల్, కమీషనర్ ఆఫ్ పోలీస్ ఆధ్వర్యంలో గౌడవెల్లి, సాకేత్ ప్రణామమ్, కొంపల్లిలో రక్తదాన శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ రక్త దాన శిబిరానికి అనూహ్య స్పందన వచ్చి 100 మంది రక్త దానం చేశారు. సేకరించిన రక్తాన్ని బసవ తారకం క్యాన్సర్ హాస్పిటల్ మరియు చిరంజీవి బ్లడ్ బ్యాంకులకు ఇవ్వడం జరిగింది. దాతలకు సేవాభారతి ప్రశంశాపత్రాలు అందించారు.

❖ జూన్–3 : కరోనా మూడవ దశ వ్యాప్తి నిరోధకానికి తీసుకోవలసిన జాగ్రత్తల గురించి ఐఏపిటిసిబితో కలిసి సేవాభారతి జూమ్ మీటింగ్ నిర్వహించడం జరిగింది. పిల్లల వైద్యులు, పాఠశాలల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ఈ జూమ్ సమావేశంలో పాల్గొన్నారు.

❖ జూన్–10 : కరోనా పాండమిక్‌లో మానవతా దృక్పథంతో ముందుకు వచ్చి ఆర్థిక వస్తు రూపేణా సహాయం అందిస్తున్న దాతలకు, సేవలు అందిస్తున్న వైద్యులకు, నర్సులకు, సేవాభారతి వాలంటీర్లకు జూమ్ మీటింగ్ ద్వారా రామకృష్ణమఠ్ పూజ్య స్వామీజీ శ్రీ శితికంఠానంద మహారాజ్ తమ ప్రేరణ దాయక ప్రసంగం ద్వారా వారిలో నూతనోత్సాహాన్ని నింపారు.

❖ జూన్–7 : కరోనా మలిదశలో కరోనా సోకిన వారికి ఆక్సిజన్ లెవల్స్ పడిపోయి ప్రమాదంలోకి వెళ్ళినారు. ఈ విషమ పరిస్థితుల్లో ఆసుపత్రుల్లో ఆక్సిజన్ బెడ్స్ విపరీతంగా డిమాండు ఏర్పడింది. సేవాభారతి శ్రీ తిరుమల నర్సింగ్ హోమ్, సీతాఫల్‌మండి, సికింద్రాబాద్‌ను తీసుకుని 14 పడకల ఆక్సిజన్ పడకల ఆసుపత్రిగా మార్చుచేసి 24 గంటలు WHO, CDC, ICMR నిబంధనల ప్రకారం చికిత్సను అందించడం జరిగింది.

❖ జూన్–16 : కోవిడ్ మహమ్మారి పిల్లలలో ఎక్కువగా ఉంటుందని సమాచారం రావడం, పిల్లలకు వ్యాక్సినేషన్ లేకపోవడంతో పాఠశాలల ప్రారంభం తల్లిదండ్రులలో భయాందోళనలు నెలకొన్నవి. పిల్లలలో కరోనా వ్యాప్తి రాకుండా జాగ్రత్తల విషయంలో అపార అనుభవం కలిగిన పిల్లల వైద్యులతో జూమ్ మీటింగ్స్ సేవాభారతి ఏర్పాటు చేసి, ఎక్కువమంది తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, సేవా వాలంటీర్లు ఈ సమావేశంలో పాల్గొనేవిధంగా కృషి చేసి సఫలీకృతం చేసింది సేవాభారతి.

❖ జూన్–27 : అన్నోజిగూడలోని ఐసోలేషన్ హోమ్స్ సేవలు నేటితో పూర్తిచేశారు.

❖ జూలై–2 : తెలంగాణ ప్రాంతంలో గత విద్యా సంవత్సరం కరోనా కారణంగా తెరవలేదు. ఈ విద్యా సంవత్సరం కూడా ప్రారంభం అయ్యే సూచనలు కనబడడం లేదు. పిల్లల చదువులకు దూరం అయ్యారు. వీరిలో విద్యా స్థాయి గణనీయంగా పడిపోసాగింది. ఈ పరిస్థితుల్లో విద్యార్థుల్లో విద్యా స్థాయిని పెంచడానికి సేవాభారతి ఇంటి బడి కార్యక్రమాలను ప్రారంభించింది.

ఈ ఇంటి బడి కార్యక్రమాల్లో ప్రతి ఇంటిలో 5 లేదా 6 గురు విద్యార్థులను కూర్చోబెట్టుకొని చదివించడం, వారి సమస్యలను పరిష్కరించడం తద్వారా పిల్లల్లో విద్య యందు ఆసక్తి, విద్యా స్థాయి పెంపుకు కృషి చేయడం జరిగింది.

❖ **జూలై-25** : నిర్మల్ జిల్లా గుండేగామ్ గ్రామంలో అకాల వర్షాలకు ఇండ్లలోకి నీరు రావడంతో 60 కుటుంబాల వారికి దుప్పట్లు, శాలువాలు, తువ్వాళ్ళు, నిత్యావసర వస్తువులు సేవాభారతి ద్వారా పంపిణీ చేయడం జరిగింది.

❖ **ఆగష్టు-18** : ములుగు జిల్లాలోని మారుమూల గ్రామాలు మరియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం పరిసర మారుమూల గ్రామాలలోని గిరిజన కుటుంబాలకు చెందిన 425 మందికి నిత్యావసర వస్తువులు పంపిణీ చేయడం జరిగింది.

❖ **సెప్టెంబర్-1** : 2020 జనవరి మాసంలో భైంసా పట్టణంలోని కొర్బాగల్లిలో అల్లర్లలో ఇండ్లు కాలిపోయిన 10 నిరుపేద కుటుంబాలను గుర్తించి కేశవ సేవా సమితి, హైదరాబాద్ వారి ఆర్థిక సహాయంలో 10 గృహాలను నిర్మించింది. ఈ పది గృహాల ప్రారంభోత్సవంలో ఆదిలాబాద్ ఎం.పి. శ్రీ సోయం బాబూరావు, రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ అఖిల భారత సేవా ప్రముఖ్ శ్రీ పరాగ్ జీ అభయంకర్, తెలంగాణ ప్రాంత సంఘచాలక్ శ్రీ బూర్ల దక్షిణమూర్తి గారు, సేవాభారతి అధ్యక్షులు శ్రీ దుర్గారెడ్డి, కార్యదర్శి శ్రీ ప్రభల రామ్మూర్తి పాల్గొన్నారు.

❖ **అక్టోబర్** : నూతన భవన నిర్మాణాలు.

సికింద్రాబాద్ బాలాజీనగర్ (జవహర్‌నగగర్) లోని మాధవ విద్యాలయం తరగతి గదులు లేక పేద విద్యార్థులు ఇబ్బందులు పడుచున్నందున, నూతన భవన నిర్మాణం ప్రారంభించబడింది. సికింద్రాబాద్ బోయినపల్లి భవనంను జనరల్ డ్యూటీ అసిస్టెంట్ కోర్స్ నిర్వహణకు అనుగుణంగా నిర్మాణం చేపట్టడం జరిగింది. సికింద్రాబాద్ నేరేట్‌మెట్‌లోని భవనంను సంచారజాతుల పిల్లల వసతి గృహం నిర్వహణకు అనుగుణంగా నిర్మాణం చేపట్టడమైనది. సూర్యాపేట జిల్లా వేముల మండలం కొక్కిరేణి గ్రామంలోని భవనంను ఆసుపత్రి నిర్వహణకు అనుగుణంగా మార్పులు-చేర్పులతో నిర్మాణం చేపట్టడం జరిగింది. నారాయణపేట జిల్లా కొల్లంపల్లిలో శ్రీ కేశవ శిశు మందిర్ పాఠశాల చుట్టుప్రక్కల గిరిజన తండాలకు, గ్రామాలకు, పిల్లలకు మంచి చదువు-సంస్కారం అందిస్తూ వారి మనస్సులను చూరగొన్నది. తరగతి గదులు లేక పిల్లలు పడుతున్న ఇబ్బందులను గుర్తించి అక్కడ అదనపు గదుల నిర్మాణం చేపట్టడం జరిగింది. మహబూబ్‌నగర్ బండమీదిపల్లిలోని బాల కార్మికుల వసతి గృహంనకు టాయిలెట్ బ్లాక్ లేనందున పడుచున్న ఇబ్బందులు గుర్తించి నిర్మాణం చేపట్టడం జరిగింది.

❖ **అక్టోబర్-10** : కోవిడ్ కష్టకాలంలో గత రెండు సంవత్సరాలుగా ముందుండి సేవలు అందిస్తున్న వైద్యులు, ఇతర ఆరోగ్య సిబ్బంది, స్వచ్ఛంద సేవకులతో హోటల్ రాడిసన్, హైటెక్ సిటీ హైదరాబాద్

నందు సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో వైద్యులు, ఆరోగ్య సిబ్బంది, స్వచ్ఛంద సేవకులు తమ అనుభవాలను-అనుభూతులను పంచుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో హైకోర్టు జడ్జి జస్టిస్ లక్ష్మణ్‌గారు పాల్గొన్నారు. అందరికీ ప్రశంసాపత్రాలు, మెమొంటోలు అందించడం జరిగింది.

❖ **డిశంబర్-5** : కోవిడ్ బారినపడి కుటుంబంలో సంపాదించే ముఖ్యవ్యక్తిని కోల్పోయిన మహిళలకు ఆర్థికంగా సహాయం అందించడంతోపాటు రోటరీ ఇంటర్నేషనల్ వారి సహకారంతో మంచిర్యాల్ జిల్లా కేంద్రంలో సేవాభారతి కుట్టుశిక్షణ కేంద్రాన్ని ఏర్పాటుచేసి, తద్వారా వారు జీవితంలో స్థిరపడి కుటుంబానికి ఆలంబనగా నిలబడేవిధంగా శిక్షణను, చేయూతను ఇస్తుంది సేవాభారతి.

**2022**

❖ **జనవరి-12** : హైదరాబాద్ హయత్‌నగర్ అబ్దుల్లాపూర్‌మెట్‌లోని శివా గార్డెన్ నందు స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని ఆరోగ్య భారతి వారి సహకారంతో రక్త దాన శిబిరంను సేవాభారతి ఏర్పాటు చేసింది.

❖ **జనవరి-30** : సిద్దిపేట జిల్లా తొగుట మండల కేంద్రంలో కోవిడ్ ఒమిక్రాన్ ప్రబలుతున్న కారణంగా మిషన్ నిరామయ సేవా సమితి సహకారంతో ఉచిత జ్వర పరీక్షలు నిర్వహించడం జరిగింది.

❖ **జనవరి-30** : హైదరాబాద్ సీతారాంబాగ్‌లోని లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ (గ్రీన్‌లాండ్స్) ట్రస్ట్ ద్వారా వారి అభ్యర్థనను అనుసరించి వారితో కలిసి 50 పడకల ఆసుపత్రిని నిర్వహించాలని నిర్ణయించడం జరిగింది.

❖ **ఫిబ్రవరి-10** : పేద విద్యార్థుల కుటుంబాలు కరోనా కారణంగా ఆర్థికంగా చితికిపోవడం వలన వారి చదువులు నిరాటంకంగా సాగేందుకు, వారిని గుర్తించి వారి ఫీజులు, స్టేషనరీ మున్నగు వాటికి ఆర్థిక సహకారం అందించడం జరిగింది.

❖ **ఫిబ్రవరి-15** : ఫ్రీ ఆర్మీ రిక్రూట్‌మెంట్ ఉచిత శిక్షణా శిబిరంను మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ఏకలవ్య ఆశ్రమంలో ప్రారంభించడం జరిగింది. 150 మంది బాలురు, 100 మంది బాలికలు దరఖాస్తు చేసుకోగా శిక్షార్థుల శారీరిక, మానసిక పరీక్షలు నిర్వహించి 80 మంది బాలురు, 40 మంది బాలికలను తీసుకోవడం జరిగింది. వీరికి రన్నింగ్, లాంగ్‌జంప్, హైజంప్ నందు శారీరిక శిక్షణ మరియు సంబంధిత సిలబస్‌లో రెండు నెలల పాటు శిక్షణను ఇవ్వడం జరిగింది.

❖ **మార్చి-6** : హైదరాబాద్ శేరిలింగంపల్లిలో బాలికల చదువు తద్వారా మహిళల సాధికారిత కోసం సేవాభారతి రన్ నిర్వహించడం జరిగింది.

❖ **మార్చి-20** : భద్రాద్రి కొత్తగూడెం చర్లలోని మారుమూల గిరిజన గ్రామాలలో ఎటువంటి సౌకర్యాలు లేని చోట అంబులెన్స్ ద్వారా ఆరోగ్య సేవలు అందిస్తున్న డ్రైవర్ శ్రీనివాస్‌ను అయ్యప్ప సేవా సమితి, చర్లవారు సన్మానించారు.

❖ మార్చి-22 : మార్చి 27వ తేదీన హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియంలో నిర్వహించే 6వ విడత రన్ ఫర్ గర్ల్ చైల్డ్ కార్యక్రమం ప్రెస్ కాన్ఫరెన్స్‌లో కూచిపూడి నాట్యంలో పద్మశ్రీ అవార్డు గ్రహీత డా॥పద్మజా రెడ్డి, ఫ్రీడమ్ ఆయిల్ మేఘరాణి, ఫల్ రెడ్డి ఫౌండేషన్ డైరెక్టర్ శ్రీమతి శాంతి, సేవాభారతి ప్రాంత అధ్యక్షులు శ్రీ దుందురపు దుర్గారెడ్డి, ఉపాధ్యక్షులు డా॥సుమలత, సహ కార్యదర్శి శ్రీమతి జయప్రదా దేవి పాల్గొన్నారు.

❖ మార్చి-24 : నల్గొండ మాధవనగర్ జెబిఎస్ ప్రభుత్వ పాఠశాలలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్, నల్గొండ వారి సౌజన్యంతో సేవాభారతి ఉచిత దంత వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. 120 మందికి దంత పరీక్షలు నిర్వహించి మందులు, 120 మంది విద్యార్థులకు టూత్‌పేస్టు పంపిణీ చేయడం జరిగింది. ఈ శిబిరంలో ఐ.ఎం.ఏ., నల్గొండ అధ్యక్షులు డా॥హేమ అజయ్‌కుమార్, డా॥శ్యామ వైష్ణవి, డా॥శ్రీనివాస్ పాల్గొన్నారు. ఆదిత్య దంత వైద్యశాలలో 4 నెలలపాటు ఈ పిల్లలకు ఇచ్చిన హెల్త్ కార్డ్‌పై ఆ ఇంటిలోని 4 గురు సభ్యులకు ఉచితంగా దంద వైద్యం చేయబడునని తెలిపారు.

నల్గొండ జిల్లా కేంద్రంలోని ఏ.ఆర్. నగర్ సిద్ధార్థ బస్తీలో సేవాభారతి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఫల్‌రెడ్డి ఫౌండేషన్ వారి సౌజన్యంతో నిర్వహించడం జరిగింది. ఈ వైద్య శిబిరంలో 54 మందికి ఉచితంగా ఆరోగ్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేయడం జరిగింది.

❖ మార్చి-27 : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం కిష్టారంపాడు అటవీ మారుమూల గిరిజన గ్రామాలలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ శిబిరంలో సత్యనారాయణపురం ప్రైమరీ హెల్త్ సెంటర్ డా॥మౌనిక తమ సిబ్బందితో 70 మందికి మలేరియా, గర్భధారణ పరీక్షలు మున్నగు వివిధ ఆరోగ్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగింది. గర్భిణులకు పౌష్ఠికాహారం గురించి, వడదెబ్బ జాగ్రత్తల గురించి అవగాహన కలిగించారు.

❖❖❖

# రన్ ఫర్ ఏ గర్ల్ చైల్డ్

కరోనా నియమ నిబంధనల కారణంగా గచ్చిబౌలి స్టేడియంలో పెద్ద సంఖ్యలో రన్ కార్యక్రమం నిర్వహించడం సాధ్యం కాదు కనుక వర్చువల్ రన్, 37 కమ్యూనిటీ రన్‌లను హైదరాబాద్ మహానగరంలో నిర్వహించడం జరిగింది. ఇవేకాకుండా ఆరు ప్రదేశాలలో రన్‌ను నిర్వహించడం జరిగింది.

సేవాభారతి 6వ విడత రన్ ఫర్ గర్ల్ చైల్డ్ కార్యక్రమాలను గచ్చిబౌలి స్టేడియం–హైదరాబాద్ నందు 21కె, 10కె, 5కె మూడు విభాగాలలో నిర్వహించడం జరిగింది. ఈ రన్ కార్యక్రమాలలో 6326 మంది పాల్గొని బాలికల విద్యకు బాసటగా రన్ చేశారు. 21కె రన్‌లో 1109 మంది, 10కె రన్‌లో 1793 మంది, 5కె రన్‌లో 3424 మంది పాల్గొన్నారు. 21కె రన్‌ను హైబిజ్ టి.వి. ఎం.డి. శ్రీ కె.రాజగోపాల్ గారు, క్యాప్‌స్టన్ కంపెని సి.ఈ.ఓ. శ్రీ కొడాలి శ్రీకాంత్ గారు, రాష్ట్రీయ స్వయంసేవక సంఘ్ దక్షిణ మధ్య క్షేత్ర సేవాప్రముఖ్ శ్రీ ఎక్కా చంద్రశేఖర్ గారు జెండాలను ఊపి 21కె రన్‌ను ప్రారంభించారు. 10కె రన్‌ను ఫ్రీడమ్ ఆయిల్ ఉపాధ్యక్షులు శ్రీ చేతన్‌గారు, గ్లోబల్ డాటా ఎం.డి. శ్రీ రాహుల్ భాటియా గారు, సేవాభారతి తెలంగాణ ప్రాంత అధ్యక్షులు శ్రీ దుందురపు దుర్గారెడ్డి గారలు జెండాలను ఊపి 10కె రన్‌ను ప్రారంభించారు. 5కె రన్‌ను హైదరాబాద్ రన్నర్స్ నిర్వాహకులు శ్రీ అభిజిత్ మద్నూకర్, ఓపెన్ టెక్ట్స్ చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ శ్రీ విశాల్ అగర్వాల్, సేవాభారతి తెలంగాణ ప్రాంత కార్యదర్శులు శ్రీ ప్రభల రామ్మూర్తి, శ్రీ సి.వి.సుబ్రహ్మణ్యం గారలు జెండాలను ఊపి 5కె రన్‌ను ప్రారంభించారు.

21కె రన్ విభాగంలో పురుషుల్లో మొదటి స్థానం అంకిత్ అగర్వాల్, రెండవ స్థానం సిద్ధార్థ్ ముఖర్జీ, మూడవ స్థానం మన్‌మీత్ సింగ్, మహిళల్లో యామిని కొఠారి మొదటి స్థానం, చస్మల్ డోల్‌కర్ రెండవ స్థానం, సుపర్ణదాస్ మూడవ స్థానంలో నిలిచారు.

10కె రన్ విభాగంలో పురుషుల్లో రమావత్ మొదటి స్థానం, నితిన్ చంద్ర లింగాల రెండవ స్థానం, మహ్మమద్ యూనిస్ మూడవ స్థానం; మహిళల్లో రాజమణి మొదటి స్థానం, సత్య చెరుకుమిల్లి రెండవ స్థానం, బానోత్ శిరీష మూడవ స్థానంలో నిలిచారు.

21కె, 10కె విభాగాలలో విజేతలుగా నిలిచిన వారికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన వారి చేత బహుమతులను ప్రదానం చేయించారు.

## // భారత్ మాతాకీ జయ్ //